

మలక్‌పేట ఆస్పత్రి ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

బకాయి వేతనాలు చెల్లించాలని ఆందోళన

సైదాబాద్, సెప్టెంబర్ 11(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని బుధవారం మలక్‌పేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు ధర్నా చేశారు. ఆస్పటల్ కాంట్రాక్టు శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ కార్మికులు తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. జీతాలతో కుటుంబాలను పోషిస్తున్న తమకు నెలవారీగా చెల్లింపులు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ఆస్పత్రి సూపరింటెండెంట్, కాంట్రాక్టర్‌కు తమ సమస్యలు విన్నవించినా చర్యలు లేవని తెలిపారు. వెంటనే వేతనాలు చెల్లించకపోతే నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మిక నేతలు తులసీ, కృష్ణ, మహ్మద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వరదనీటి కాల్వ మరమ్మతు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

వరదనీటి కాల్వల్లో మట్టిని తొలగించండి

కొత్తపేట, సెప్టెంబర్ 11(ఆంధ్రజ్యోతి): కాలనీల్లోని వరదనీటి కాల్వల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించాలని, బాక్స్‌డ్రెయిన్ పనులతో పాడైన దారులకు మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ అధికారులను ఆదేశించారు. నాగేశ్వర్‌నగర్‌కాలనీ, వైష్ణవీనగర్‌కాలనీల్లో చేపట్టిన బాక్స్ డ్రెయిన్ పనులతో పాడైన దారుల మరమ్మతులను, న్యూనాగోల్‌కాలనీలో పాడైన వరదనీటి కాల్వ మరమ్మతులనూ బుధవారం ఆయన జీహెచ్ఎంసీ ఏఈ మాతృ నాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాగణపతుల నిమజ్జన శోభాయాత్రలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరగా దారుల మరమ్మతు పనులు పూర్తి చేయాలన్నారు.



పీఆర్టీయూ మండల కార్యవర్గాన్ని అభినందిస్తున్న తిరుపతిరెడ్డి తదితరులు

పీఆర్టీయూ సైదాబాద్ మండల కమిటీ ఏకగ్రీవం

సైదాబాద్, సెప్టెంబర్ 11(ఆంధ్రజ్యోతి): పీఆర్టీయూ టీఎస్ సైదాబాద్ మండల కమిటీ అధ్యక్షుడిగా జి. ఆంజనేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా కల్వకోల్ వెంకట్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మలక్‌పేట ప్రభుత్వ పాఠశాలలో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల కమిటీని ప్రకటించారు. అసోసియేట్ అధ్యక్షుడిగా దామోదర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రఘువీర్‌రెడ్డి, మహిళ ఉపాధ్యక్షురాలిగా శ్రీవాణి, కార్యదర్శిగా సతీష్, మహిళ కార్యదర్శిగా శ్రీదేవి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ప్రశాంత్‌రెడ్డి, పరిశీలకుడిగా శ్రీనివాస్ వ్యవహరించారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు మందడి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు సాంబశివరావు తదితరులు పాల్గొని మండల కమిటీని అభినందించారు.

టీపీసీసీ అధ్యక్షుడికి రాజ్యాంగ పుస్తకం బహూకరణ

ఓల్డ్‌మలక్‌పేట, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి) : టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్‌గౌడ్‌ను బుధవారం మలక్‌పేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ అక్బర్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ షకీల్‌లు గాంధీభవన్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాకెట్ రాజ్యాంగం పుస్తకాన్ని టీపీసీసీ అధ్యక్షుడికి బహూకరించారు. పార్టీ పటిష్టతకు కృషిచేయాలని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు సూచించినట్లు వారు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన వారిలో నాయకులు చక్రపాణి, మహేష్, రాహుల్ తదితరులున్నారు.



టీపీసీసీ అధ్యక్షుడికి పాకెట్ రాజ్యాంగ పుస్తకాన్ని బహూకరిస్తున్న షేక్ అక్బర్

మహేష్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు

సైదాబాద్, సెప్టెంబర్ 11(ఆంధ్రజ్యోతి): టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేష్‌కుమార్‌గౌడ్‌ను బుధవారం ఆ పార్టీ కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీలకు సముచిత న్యాయం కాంగ్రెస్‌లో సాధ్యమవుతుందని శ్రీనివాస్ తెలిపారు. నేతలు లడ్డు పటేల్, రమేష్ పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడికి చిగిరింత..

సరూర్‌నగర్, సెప్టెంబర్ 11(ఆంధ్రజ్యోతి): టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



మహేశ్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మేయర్ పారిజాతారెడ్డి

నాలా నిర్మాణ పనులను పూర్తి చేయాలి : కార్పొరేటర్



అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి

చంపాపేట, సెప్టెంబర్ 11(ఆంధ్రజ్యోతి): అసంపూర్తిగా ఉన్న నాలా నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి అధికారులను కోరారు. చంపాపేట డివిజన్‌లోని కర్మన్‌ఘాట్‌లోని శ్రీవెంకటేశ్వర ఆస్పత్రి నుంచి పద్మానగర్‌కాలనీ, న్యూపద్మానగర్‌కాలనీల మీదుగా వంగా శంకరమ్మ గార్డెన్ వరకు ఎస్ఎన్‌డీపీ కింద చేపట్టిన నాలా నిర్మాణ పనులను బుధవారం అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న నాలా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. వరదనీటిని ఇన్నర్ రింగ్ రోడ్ మందమల్లమ్మ చౌరస్తా నుంచి సాగర్‌రింగ్ రోడ్ మీదుగా ఎల్బీనగర్ చౌరస్తా, నాగోల్ మీదుగా మూసీనదిలోకి మళ్లించాలని ఈ పనులు పూర్తి అయితే వరదనీటి నుంచి శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఇప్పటికే పూర్తి చేసిన నాలాకు ఇరువైపులా సీసీ రహదారి పనులు చేపట్టాలని కార్పొరేటర్ కోరారు. కార్యక్రమంలో ఎస్ఎన్‌డీపీ ఈఈ కృష్ణయ్య, డీఈ వెంకట్‌కిరణ్‌రెడ్డి, ఏఈ సంతోష్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు అలంపల్లి శ్రీనివాస్, నాయకులు దశరథ్‌గౌడ్, శ్రీకాంత్, ఆయా కాలనీల ప్రతినిధులు వీరారెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, యాదయ్య, బలరాం, నాగేష్, శ్రవణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏడాదిన్నరగా సాగుతున్న

హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు !

- పనుల కారణంగా ఇబ్బందిపడుతున్న వాహనదారులు
- త్వరగా పూర్తి చేయాలని స్థానికుల డిమాండ్

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 11(ఆంధ్రజ్యోతి): పెద్దఅంబర్‌పేట్ నుంచి కోహెడ రోడ్డులోని హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు ఏడాదిన్నరగా కొనసాగుతూనే ఉన్నాయి. అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా పనులు నెమ్మదిగా కొనసాగుతుండడం పట్ల స్థానికులు, వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి పనుల కారణంగా వాహనాల రాకపోకలు సాగించే మట్టిరోడ్డు అధ్వానంగా తయారయింది. గుంతలమయంగా మారడంతో నాలుగు చక్రాలతో పాటు ద్విచక్ర వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఆ రోడ్డులో కనీస మరమ్మతులు కూడా చేపట్టడం లేదని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు.



అసంపూర్తిగా మిగిలిన చాకరవాగు హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు

రూ. 7.50కోట్లతో..

పెద్దఅంబర్‌పేట్ నుంచి కోహెడకు వెళ్లే రోడ్డులోని చాకరవాగు, చెన్నవాగును నాలుగేళ్ల క్రితం వచ్చిన వరదలు ముంచెత్తాయి. వరదల్లో ఓ లారీతో పాటు పలు చిన్న వాహనాలు కొట్టుకుపోయాయి. సుమారు 10 రోజుల పాటు ఆ రోడ్డులో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో స్థానికుల డిమాండ్‌తో అప్పటి ప్రభుత్వం హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం మొదటి విడతలో రూ.5.45కోట్ల నిధులను కేటాయించింది. అనంతరం నిర్మాణ వ్యయం అంచనా పెరగడంతో ప్రస్తుత ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చొరవతో మరో రూ.2 కోట్లను అదనంగా కేటాయించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిర్మాణ పనుల్లో కొంత ఆలస్యం జరిగినా ఎన్నికల అనంతరం పనులు చకచకా జరిగాయి. అయితే ఇటీవలే నిర్మాణ పనుల్లో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది.



చెన్నవాగు నిర్మాణ పనుల దృశ్యం

మట్టి రోడ్డుతో వాహనదారుల పాట్లు..

బ్రిడ్జి నిర్మాణ పనుల ఆలస్యం కారణంగా ఆ రోడ్డులో రాకపోకలు సాగించే వాహనదారులు పడరాని పాట్లు పడుతున్నారు. చాకరివాగు, చెన్నవాగు వద్ద బ్రిడ్జి పక్క నుంచి ఏర్పాటు చేసిన మట్టిరోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు సకాలంలో పూర్తి అయితే ఈ బాధలు తప్పేవని పలువురు వాహనదారులు, స్థానికులు పేర్కొంటున్నారు. గుంతల మయంగా మారిన మట్టి రోడ్డుకు అధికారులు కనీస మరమ్మతులు కూడా చేయించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈదులచెరువు అలుగు పోస్తుందని వరద ప్రవాహం పెరిగితే ఆ రోడ్డులో కూడా రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉన్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌కు పలుమార్లు చెప్పినా పెడచెవిన పెడుతున్నారని స్థానిక నేతలు పేర్కొంటున్నారు. స్థానిక ప్రజల, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



చాకరవాగు వద్ద మట్టి రోడ్డులో వాహనదారుల తిప్పలు

ఆ మూడు పార్టీలు కలిసినా బీజేపీని ఓడించలేవు

సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్

రాయదుర్గం, సెప్టెంబర్ 11(ఆంధ్రజ్యోతి): వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కలిసి పోటీ చేసినా బీజేపీని ఓడించలేవని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. బీజేపీ రంగారెడ్డి జిల్లా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం గచ్చిబౌలి డివిజన్‌లోని గౌలిదొడ్డి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి రవి కుమార్‌యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డిలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే బీజేపీ అత్యంత సభ్యత్వం కలిగిన పార్టీ అన్నారు. తాజాగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి మరింత మందిని సభ్యులుగా చేర్పించాలన్నారు. సభ్యత్వ నమోదు అనేది పార్టీ ప్రజల్లోకి మరింతగా వెళ్లేందుకు, ప్రజలకు పార్టీని చేరువ చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటేనని విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను నమ్మి ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. వాళ్ల ఒక్క గ్యారెంటీకీ కూడా వారంటీ లేదన్నారు. ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ బీజేపీకి తప్ప ఏ పార్టీకి సిద్ధాంతాలు లేవన్నారు. నేషన్ ఫస్ట్ మనం సెకండ్ అనేది బీజేపీ నినాదమన్నారు. బీజేపీని గెలిపించడం వల్ల మనకంటే దేశానికి ఎక్కువ ముఖ్యమన్నారు. మొత్తం ప్రపంచం కన్ను ఇప్పుడు భారత్ మీద ఉందన్నారు. మోదీ నాయకత్వంలో అభివృద్ధి పంథాలో దేశం ముందుకు వెళ్తుందన్నారు. దేశంలో ఎక్కువ మంది సభ్యుతం కలిగిన పార్టీ బీజేపీ అన్నారు. రానున్న ఎన్నికల్లో అందరూ కలిసి నడిస్తే విజయం మనదేనన్నారు. జిల్లాలో అత్యధికంగా సభ్యత్వ నమోదు చేపట్టాలని సామ రంగారెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, జిల్లా నాయకులు ధర్మగారి రవీందర్‌రెడ్డి, బసంత్‌యాదవ్, కృష్ణ ముదిరాజ్, ఎల్లేష్, రాధాకృష్ణ, రాజు శెట్టి పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదులో కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపీ విశ్వేశ్వరరెడ్డి

నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి : ఎస్ఈ

హయత్‌నగర్, సెప్టెంబర్ 11(ఆంధ్రజ్యోతి): సరూర్‌నగర్ ఎస్ఈగా బాధ్యతలు చేపట్టిన సి. మాధవరెడ్డి బుధవారం తుర్కయంజాల్‌లోని ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యుత్ బిల్లులు ఇవ్వడం, బిల్లులు వసూలు ఏ విధంగా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ నిరంతరం అందేలా కృషి చేయాలని కోరారు. వినాయక నిమజ్జనాన్ని సజావుగా పూర్తి చేయాలని కోరారు. వినియోగదారుల ఫోన్‌కు సమాధానం చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో డీఈఈ యాదగిరి, అధికారులు రమణారెడ్డి, శేఖర్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, విద్యారాణి, కళ్యాణి పాల్గొన్నారు.



విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ఎస్ఈ మాధవరెడ్డి

అత్యాచారం కేసులో నిందితుడికి జీవిత ఖైదు, జరిమానా

రంగారెడ్డి కోర్టులు, సెప్టెంబర్ 11(ఆంధ్రజ్యోతి) : అత్యాచారం కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ. 5,100లు జరిమానా విధిస్తూ పదమూడో అదనపు జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తి ఎం. వాణి తీర్పు ఇచ్చారు. పీపీ మంజుల కథనం ప్రకారం.. డీఆర్డీఓలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఋషి శర్మకు రాజేంద్రనగర్‌లో ఉంటున్న ఓ మహిళ పరిచయం కావడంతో తరచుగా వాళ్ల ఇంటికి వచ్చి వెళ్తుండే వాడు. ఒక రోజు ఆ మహిళ ఇంట్లో లేని సమయంలో వచ్చిన అతను ఆమె కూతురిపై లైంగికదాడి చేశారు. పర్యవసానం ఆ యువతి గర్భం దాల్చింది. దీంతో ఆ యువతి రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు సాక్ష్యాధారాలతో కోర్టులో చార్జిషీట్ వేయగా బుధవారం సాక్షులను విచారించిన న్యాయమూర్తి నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ. 5,100లు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

ఒక మిస్డ్ కాల్‌తో బీజేపీ, దాని అనుబంధ సంస్థల్లో సభ్యత్వం

- పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంద్రశేఖర్‌జీ

చాదర్‌ఘాట్, సెప్టెంబర్ 11(ఆంధ్రజ్యోతి): ఒకే ఒక్క మిస్డ్ కాల్‌తో బీజేపీ, దాని అనుబంధ సంస్థల్లో సభ్యత్వం పొందవచ్చని పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంద్రశేఖర్‌జీ అన్నారు. మంగళవారం రాత్రి మూసారాంబాగ్ ఎస్‌బీఐ ఆఫీసర్స్‌కాలనీలోని శ్రీవేంకటేశ్వర స్వామి కమ్యూనిటీహాల్‌లో బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ముందుగా ఆయన పార్టీ సభ్యత్వాన్ని బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డికి అందజేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారం రావడం ఖాయమని, అందుకు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ సభ్యత్వానికి ప్రజల నుంచి వస్తున్న స్పందన ఇందుకు నిదర్శనమన్నారు. ప్రతి బూత్ కమిటీ సభ్యులు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరిని సభ్యత్వం చేయించడమే లక్ష్యంగా పనిచేయాలని వివరించారు. ప్రస్తుత బీజేపీ సభ్యత్వ నమోదు ఘర్‌ఘర్ గావ్‌గావ్ నినాదంతో కార్యకర్తలు ముందుకు సాగి పెద్దసంఖ్యలో సభ్యత్వం నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. సంరెడ్డి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా సభ్యత్వం నమోదైన నియోజకవర్గం మలక్‌పేటగా గుర్తింపు పొందిందన్నారు. మూసారాంబాగ్, సైదాబాద్ కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి, కొత్తకాపు అరుణరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్, సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి రామకృష్ణ, నాయకులు సహదేవ్‌యాదవ్, హరిగౌడ్, నర్సింహ, రమణ్‌సింగ్ పాల్గొన్నారు.



బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంద్రశేఖర్ చేతుల మీదుగా పార్టీ సభ్యత్వం తీసుకుంటున్న మైనార్టీ మహిళలు, పక్కన జిల్లా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు భాగ్యలక్ష్మీరెడ్డి, అరుణరెడ్డి

18.03 గ్రాముల గంజాయితో పట్టుబడ్డ పాత నేరస్థుడు

కొత్తపేట, సెప్టెంబర్ 11(ఆంధ్రజ్యోతి): ఎల్బీనగర్ పీఎస్ పరిధి ఎన్టీఆర్‌నగర్ మార్కెట్ వద్ద గంజాయి అమ్మడానికి వచ్చిన పాత నేరస్థుడిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజేందర్‌నగర్ పరిధి వాది - ఎ - మహమూద్ పిల్లర్ నెం. 216 డైరీ ఫాం ప్రాంతంలో ఉండే మహ్మద్ బషీర్ అలియాస్ ఫైజల్ అలియాస్ సైఫన్(26) పాత నేరస్థుడు. 2022లో రాజేందర్‌నగర్ పీఎస్ పరిధిలో జరిగిన హత్యాయత్నం కేసులో అతడు నిందితుడు. అతడు గంజాయి సేవనానికి బానిసయ్యాడు. అతడు బుధవారం ఎన్టీఆర్‌నగర్ మార్కెట్ వద్ద గంజాయి అమ్మడానికి వచ్చాడని పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు అక్కడికి చేరుకుని అతడిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అతడి వద్ద ఉన్న 18.03 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్‌కు చెందిన అతడి స్నేహితులు నసీర్, షోయబ్‌ల వద్ద అతడు గంజాయి కొనుగోలు చేసి, విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. నేరాన్ని అంగీకరించడంతో అతడిని సాయంత్రం రిమాండుకు తరలించారు.

విలీన గ్రామాల రికార్డులను స్వాధీనం చేసుకున్న అధికారులు

- ఆయా గ్రామాల్లో పర్యటించిన ప్రత్యేక అధికారి, మున్సిపల్ కమిషనర్

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ హైదరాబాద్ విస్తరణలో భాగంగా ఔటర్ రింగ్‌రోడ్డు లోపల, దానికి ఆనుకుని ఉన్న గ్రామాలను సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేసిన సంగతి తెలిసిందే. శివారులోని తారామతిపేట, కుత్బుల్లాపూర్, బాచారం, గౌరెల్లి గ్రామాలను పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీలో విలీనం చేశారు. రెండు రోజుల నుంచి ఆయా గ్రామాల్లో పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ కార్యాలయం కేంద్రంగా పాలన ప్రారంభమైంది. ప్రత్యేక అధికారి అయిన పురపాలకశాఖ సంయుక్త సంచాలకులు శ్రీపాదరామేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డితో కలిసి బుధవారం నాలుగు గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పంచాయతీ రికార్డులను కార్యదర్శుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని గదుల్లో భద్రపరిచారు. ఆయా గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకురావాలని అధికారులు తెలిపారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.



కుత్బుల్లాపూర్‌లో పంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకుంటున్న ప్రత్యేక అధికారి శ్రీపాదరామేశ్వరరావు, కమిషనర్ రవీందర్‌రెడ్డి

అతిథి అధ్యాపకులకు ఇంటర్వ్యూలు నేడు

మదీన, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): హుసేనిఆలం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ అపియ చిన్నమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు కళాశాలలో జరుగనున్న ఇంటర్వ్యూలకు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.

BEFORE THE HON'BLE HIGH COURT
AT: HYDERABAD TELANGANA
F.C.A No. 145 OF 2024

Between:
Smt. Shilpa Agarwal ...Appelant
and
Sri. Keshav Govind ...Respondent

To:
Sri. Keshav Govind, S/o. Mr. Krishna Kumar, Aged: 39 years, Occupation: Private Employee, R/o. H.No. 16-11-23/81/1, Sanjeev Nagar, Moosarambagh, Hyderabad, Telangana State-500036.
Please take notice that my client **Smt. Shilpa Agarwal,** has filed the above **F.C.A. No. 145/2024,** before the Hon'ble High Court of Telangana against **O.P.No. 620/2020,** on the file of the Principal Family Court-cum-XIII Addl. Metropolitan Magistrate Sessions Judge, Hyderabad, Telangana State. The above **F.C.A. No. 145/2024** is coming up for hearing on **17-09-2024, at 10:30 A.M.** before her Lordships. You are hereby informed to make appearance either in person or through your advocate on **17-09-2024, at 10:30 A.M.** Before the Hon'ble High Court.

//By Order of the Hon'ble High Court//
Sd/- Anshul Agarwal,
Advocate,
#1-2-298, Amarnath Kunj, St No. 7,
Domalguda, Hyderabad-500029, T.S.
PH No. 8801617471.

BEFORE THE HON'BLE HIGH COURT
AT: HYDERABAD TELANGANA
F.C.A No. 144 OF 2024

Between:
Smt. Shilpa Agarwal ...Appelant
and
Sri. Keshav Govind ...Respondent

To:
Sri. Keshav Govind, S/o. Mr. Krishna Kumar, Aged: 39 years, Occupation: Private Employee, R/o. H.No. 16-11-23/81/1, Sanjeev Nagar, Moosarambagh, Hyderabad, Telangana State-500036.
Please take notice that my client **Smt. Shilpa Agarwal,** has filed the above **F.C.A. No. 144/2024,** before the Hon'ble High Court of Telangana against **O.P.No. 514/2019,** on the file of the Principal Family Court-cum-XIII Addl. Metropolitan Magistrate Sessions Judge, Hyderabad, Telangana State. The above **F.C.A. No. 144/2024** is coming up for hearing on **17-09-2024, at 10:30 A.M.** before her Lordships. You are hereby informed to make appearance either in person or through your advocate on **17-09-2024, at 10:30 A.M.** Before the Hon'ble High Court.

//By Order of the Hon'ble High Court//
Sd/- Anshul Agarwal,
Advocate,
#1-2-298, Amarnath Kunj, St No. 7,
Domalguda, Hyderabad-500029, T.S.
PH No. 8801617471.

వాడవాడలా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు

సరూర్‌నగర్, సెప్టెంబర్ 11(ఆంధ్రజ్యోతి): గణేశ్ నవరాత్రి ఉత్సవాలు వాడవాడలా ఘనంగా జరుగుతున్నాయి. బాలాపూర్‌లోని బడా గణపయ్యను మంగళవారం రాత్రి బీఆర్ఎస్ యువ నేత, మాజీమంత్రి సబితారెడ్డి తనయుడు పి.కార్తీక్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. లడ్డూ వేలం పాటదారుడు వంగేటి లక్ష్మారెడ్డి, ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి ఆయనను శాలువాతో సత్కరించి స్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేశారు.

బడంగ్‌పేట్‌లో కేఎల్లార్ పూజలు

బడంగ్‌పేట్ 28వ డివిజన్‌లోని వినాయకుడిని బుధవారం కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ దర్శించుకుని, అక్కడ పార్టీ నాయకుడు బంగారి అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నాదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గోమాతకు పూజలు చేశారు.



కార్పొరేటర్ అరుణారవీందర్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఉత్సవకమిటీ అధ్యక్షుడు మల్లేష్ తదితరులు

గణపతులను దర్శించుకున్న శ్రీనివాస్‌గుప్తా

కొత్తపేట: కొత్తపేట డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను బుధవారం టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా సందర్శించి, పూజలు చేయించారు. కార్యక్రమంలో బిలకంటి రాజుగుప్తా, అంబరీష్ గుప్తా, నాంపల్లి శ్రీనివాసగుప్తా పాల్గొన్నారు.

ఘనంగా జిల్లా కోర్టుల వినాయకుని నిమజ్జనం

రంగారెడ్డి జిల్లా కోర్టులు : రంగారెడ్డి జిల్లా కోర్టుల ఆవరణలో ప్రతిష్ఠించి పూజలందుకున్న గణనాథుని నిమజ్జనం బుధవారం ఘనంగా నిర్వహించారు. అన్నదానం చేసిన తర్వాత గణపతి లడ్డూ వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో న్యాయవాదులు పోటాపోటీగా పాల్గొన్నారు. చివరకు రూ.3,30,000లకు న్యాయవాది రామేశ్వర్‌రావు దక్కించుకున్నారు. అనంతరం గణపతిని ప్రత్యేక వాహనంపై జిల్లా కోర్టుల నుంచి సరూర్‌నగర్ మినీ ట్యాంక్ బండ్ వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనోత్సవంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, కార్యదర్శి కృష్ణ, మహిళా న్యాయవాదులు జ్యోతి, మీనాక్షి, సత్యనారాయణరెడ్డి, భరత్‌రెడ్డి, సంజీవ్ పాల్గొన్నారు.



బడంగ్‌పేట్ 28వ డివిజన్‌లోని గణనాథుడిని దర్శించుకున్న కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్

ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు

అబ్దుల్లాపూర్‌మెట్ : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా మండపాల్లో ప్రతిష్ఠించిన వినాయకుడు నిత్యపూజలు అందుకుంటున్నాడు. భక్తులు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలతో పాటు నిత్య అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. పెద్దఅంబర్‌పేట్ 5వ వార్డులోని భువనేశ్వరీనగర్‌కాలనీలో కౌన్సిలర్ బొర్ర అనురాధసురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీశైలంయాదవ్, రమేష్, శ్రీనివాస్, నర్సింహ, అర్జున్, కాలనీవాసులు పాల్గొన్నారు.